[పెద్ద కథ]

# "ఇల్లాలి - ఆంతర్యం"

## శ్రీవారి జీతం

అసలు ఈమగవాళ్ళలో చాలా మందికి కన్సిస్టెన్సీ లేదు కొంతకాలం ఒక ఆలోచన మరి కొంతకాలం ఇంకో ఆలోచన ఒక్క ఆలోచనని శాశ్వతంగా వుంచుకోరు. అందుకు సరైన ఎగ్జాంపుల్ మా శ్రీవారు. నన్ను పెళ్ళి చేసుకోవటానికి ముందుచాలా ఆదర్శవాది. ఆడవాళ్ళకు చదువులు కావాలి స్వాతంత్ర్యం కావాలి అని అందరితోనూ ఉపన్యాసాలు దంచటమే కాదు కాలేజిలో చదివిన దాన్నినన్ను పెళ్ళి చేసుకున్నారుకూడా అందులో స్వార్థంపాలు బాగానే వుందిలేండి చదువుకున్న అమ్మాయయితే తనతో పాటు సంపాదిస్తుందని అవసరమయితే తనకు కూడా సంపాదించి పెడుతుందని అయనగారి ఆశ అయివుంటుంది అందుకనే నన్ను తప్ప వేరే ఎవరిని పెళ్ళి చేసుకోను అని, వాళ్ళయింట్లో మారాం చేసి మొండిపట్టు పట్టివుంటారు

ఒక సంగతి చెప్పటం మరిచిపోయా మావారు చాలా మంది అమ్మాయిల్ని పెళ్ళిచూపులు చూశారట. కొందరికి మావారు నచ్చినా—మనలో మన మాట ఆయన అందంగా ఇంచక్కా వుంటారులేండి, ఆయనకు ఎవరూ నచ్చలేదట! వాళ్ళల్లో ఒకళ్ళు బి ఎ. వరకూ చదివిన వాళ్ళులేరట. దాంతో నన్ను చూసే చూడటంతోనే ఎగిరిగంతేసి నన్నే చేసుకుంటానని పీఠంవేసి కూర్చున్నారట వాళ్ళ నాయనమ్మ ముందు. వాళ్ళనాన్న ఏట్ ప్రజెంట్ మా మామగారు, అంటే ఆయనకి ఇందిరాగాంధీ ముందు కాంగ్రేసు ఎం ఎల్. ఏకు వున్నంత ఇది!! ఎర్రటోపిపోలీసంటే సుబ్బారావు స్కూటరుకు వున్నంత ఇది!!!

సుబ్బారావంటే మా పినతల్లి కూతురు మొగుడు అతను, పాపను కట్టినా కట్టకపోయినా పర్వాలేదు ప్రజల సొమ్మేకదాఅని కొన్ని బ్యాంకులు యిస్తూన్న స్కూటరు అప్పును తీసుకుని ఒక మంచి స్కూటరును కొనేశాడు ముందూ వెనకా సర్రటిపల్ బోర్డులు తగిలించుకొని జుయ్‌మంటూ ఇంటి దగ్గర బయలుదేరి మెయిన్ రోడ్డుమీదకి వెళ్ళే సరికి అక్కడ ఎర్రటోపి పోలీసు

**జి. కిరణ్ కుమారి**

తెల్లబట్టల్లో కనిపించడంతో చిన్ననాటి ప్రాణస్నేహితుడ్ని కలిసినట్టు స్కూటరు ఆగిపోయింది సుబ్బారావు ఎంత మొత్తుకున్నా బయలు దేరను పొమ్మని స్కూటరు రోడ్డుకడ్డంగా కూర్చోవటంతో పోలీసు వచ్చి సుబ్బారావు జేబుల్ని పరామర్శించి వెళ్ళాడట. అప్పట్నుంచి సుబ్బారావు స్కూటరు ఎక్కడ ఎర్రటోపి కనిపించినా ఆగినిశ్శబ్దంగా అతన్ని కొంచెం సేపయినా చూడందే కదలదు. అవిషయం సుబ్బారావు స్కూటరు వెనకాల ఒకసారి కూర్చుని వచ్చిన మారావారు చెప్పారులేండి.

సో, మామగారు వాళ్ళ అమ్మలక మండేషన్ తోసి పుచ్చలేక పోవటంతో సదరు ఆయన నాకు శ్రీవారయ్యారు

అసలు పాయింటేమిటంటే నన్ను పెళ్ళి చేసుకున్నాక మా శ్రీవారు చదువుతున్న ఆడదాన్ని పెళ్ళిచేసుకోవటం నాబుద్ధితక్కువ అంటారు. నన్నే కాదు, ఆయన చేస్తూ ఉద్యోగాన్ని అలానే తిడతారు ఆయన వెధవ ఉద్యోగం ఈ ఉద్యోగంలో ఎందుకు చేరానా అని మా శ్రీవారేకాదు, పక్కింటి అండా. ళ్ళమ్మగారి మొగుడు పనుచేస్తూన్న తాలూకాఫీసు గుమాస్తాగిరిని అలానే తిడతాడు! నేను చదువుకుంటానికి పుస్తకాలు పత్రికలు కొనమంటే ఎందుకు వెధవఖర్చు అంటారు మా శ్రీవారు సినిమాకి వెళదాం అంటే ఫలానా సినిమా చూశావుగా. ఈసినిమా ఆసినిమా ఒకటే అదే హీరోయిన్, అదే హీరో ఎటొచ్చీ పార్కులో కలిసిన ప్రేయసీ ప్రియులు ఇంటి వద్దా, అచిత్రంలో రోడ్డుమీద పాడిన డ్యూయెట్టు ఈ చిత్రంలో బృందావన్ గార్డెన్సులోనూ పాడారట అంతే అంటారు కాదంటే ఈ సినిమాకి వెళదాం, ఈ పుస్తకం కొందాం అంటే ఆయనకి కోపం వచ్చేస్తుంది ఆడవాళ్ళకి స్వాతంత్ర్యం ఇవ్వకూడదు, వాళ్ళు చపలచిత్తులు వెరైటీ కవ్వాలు కోసం తపించాలి అనిలుంగీబనియన్లతో వున్నవారల్లా కుర్చీమీదటవల్ భుజాన వేసుకుని గదిలో అటూయిటూ తిరిగేస్తారు.

అందుకే ఈ మగాళ్ళమీద నాకోపం. ఎప్పుడూ కాదులేండి అప్పుడప్పుడూ అనాది నుంచీ భారతదేశంలో స్త్రీకి పురుషునితో సమానహక్కు వుంది అని పుస్తకాల్లో రాస్తారు. ఉపన్యాసాలు దంచుతారు, అలారాసేదీ, అలా చెప్పేది ఈమగాళ్ళే!

[తరువాయి 17వ పుటలో]

# రాజకీయ

## రాష్ట్రపతి పాలనవల్ల జరిగిన మేలు

రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభంవల్ల కేంద్ర ప్రభుత్వం కొన్నిమాసాలుగా పెట్టిన రాష్ట్రపతి పాలన ప్రజలకు ఏంతో మేలు చేసినది. క్రమంగా శాంతి భద్రతలు ఏర్పడినాయి విద్యార్థులు బళ్ళలో చదువులు కొనసాగిస్తున్నారు. ఉద్యోగులు యథాప్రకారం పనులు చేస్తున్నారు దస్త్రాలు కదులుతున్నాయి. ఉత్తర్వులు సకాలంలో వస్తున్నాయి ప్రభుత్వం దుర్భిక్షనివారణకు ద్రవ్యాన్ని మంజూరు చేస్తోంది. ప్రజాప్రభుత్వం కన్నా గవర్నరు సలహాదారుల పాలనే బాగున్నవని ప్రజలు ఊర్వచెందుతున్నారంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. రాజకీయ వేత్తలకు కనీసం పుష్కరానికొకసారైనా హాధాత చికిత్స ఒకటి ఇలాంటిది జరిగితేతప్ప తామనుకున్నదే ప్రజాభిప్రాయం అనే జాడ్యంపోదు.

సర్వజ్ఞత్వము, అహంకారము ఎవ్వరికికూడదు. అవి ప్రకోపించినప్పుడు అధఃపతనము తప్పదు. నమ్రత లేకపోతే మానవుడు ఎందుకు నమ్రత లేకుండా తాను నమ్రతామూర్తిని అని ఎవ్వడైనా చెప్పుకుంటే అది దురహంకారం అవుతుంది ఒకని యోగ్యతాయోగ్యతలను గూర్చిచెప్పవలసింది ప్రజ. ప్రజ ఏమనుకుంటే మాకేమని అనుకుంటే పాపంపండినప్పుడు అనుభవించక తప్పదు. బ్రిటిషులో ఇద్దరు మంత్రులు వ్యభిచారం దోషంచేశారని రాజీనామా ఇవ్వలేదా? ఈ ప్రాంతంలో అలాంటి వదంతి లేదా ఆరోపణ వస్తే అజగరలలోకూరోచ్చవదంతప్ప పట్టించుకున్నవారు ఉన్నారా? ప్రజాభిప్రాయంప్రకారమే పరిపాలన జరుగుతుంది

★ ★ ★

## ఇల్లాలి - ఆంతర్యం

శ్రీవారి జీతం

[ 8వ పుట నుండి ]

నిజానికి భారతదేశంలో ఏనాడూ మగాడు, స్త్రీకి స్వాతంత్ర్యం యివ్వలేదంటాను నీఇష్టం వచ్చినట్టు మాట్లాడు, ఇంట్లో సర్వహక్కులూ నీవే, ఇంటికి దీపంనీవే, నీచెప్పు చేతలలోనే నేను నడుస్తున్నాను; ఎటొచ్చి ఇతరులకి చులకన కాకుండా బైటనేనుగొప్పగా తిరుగుతాను. అంతే అంటూ వస్తున్నాడు మగాడు కూరలు తెమ్మనంటే బజారుకెళ్ళి బంగాళ దుంపలు మాత్రమే పట్టుకొస్తే ఏ యిల్లాలు తన కిష్టమయిన గుత్తివంకాయ కూర చేయగలదు నీకోసం ఈచీర తెచ్చాను అని పచ్చచీర పట్టుకొచ్చిన భర్తను నాకు ఈచీర బాగుండదు యమ్మిగనూరు చీర కావాలి అనిఏభార్య వేధించగలదు. తనకు నచ్చిన చీరకొనుక్కుందామంటే ఆడదాని దగ్గర డబ్బులేవీ? అమెరికా అప్పునిచ్చినట్టు నెల జీతం తెచ్చి భార్య చేతికిచ్చిన, ఖర్చు ఎలా చెయ్యాలో, ఎంతెంత చేయాలో నిర్ణయించేది ఖర్చుచేసేది, మళ్ళీ శ్రీవారలేనయ్యె! మనకు స్వాతంత్ర్యంఏది? మనస్థితి నాలుగునెల్ల పాపచేతిలో రూపాయి పెట్టినట్టే ఇబ్బందిపడి గుప్పిటలో రూపాయి బిగించి నోటిదగ్గరకు చేర్చుకునేసరికి పాపచేతిలోని ఆరూపాయి నోటును అయ్యోచిరిగిపోతుంది అంటూ పెద్దచేయి తీసేసుకోవటం ఖాయం

అందుకే నేను భారతదేశంలో వాస్తవమైన స్వాతంత్ర్యం స్త్రీ రావాలంటే స్త్రీకి ఆర్థికస్వాతంత్ర్యం కావాలంటాను. ఇప్పటిలా మనజుట్టుపట్టుకుని తోలుబొమ్మల్లా శ్రీవారలు మనల్ని ఆడించకుండా వుండాలంటే, మనం కూడా పశ్చిమ దేశాల్లో ఆడవారిలా మన అవసరాలకి భుక్తికి కావలసిన సొమ్మును సంపాదించుకోవాలంటాను

మనలో మనమాట! ఇదంతా మీరు చదివితే చదివారు. మీశ్రీవారికి మాత్రం చూపించకండి మీచేతికి ప్రతినెలా ఫస్టు తారీఖున తన జీతాన్ని యిప్పటిదాకా యిస్తూన్నా భార్యకు ఆర్థిక స్వాతంత్ర్యం అనంగానే ఆ యివ్వటం ప్రస్తుతం మానేసినట్టు మనది పెద్ద దేశం కాబట్టి అమెరికా మానేస్తే రష్యా యిచ్చింది అప్పు అలా మనకెవరిస్తారు!

